
MRR 69 TV

అవినీతిపై అక్షర సమరం


మన అంకుశం

సంచలన సాయంకాలం దినపత్రిక

ఎడిటర్ : మచ్చా రామలింగారెడ్డి | సంపుటి : 5 | సంచిక : 284 | సోమవారం 4 ఆగస్టు 2025 | పేజీలు : 4 | వెల : 3/-




# 15 నుంచి ఆన్ లైన్లో
# 700 ప్రభుత్వ సేవలు



- నాణ్యమైన జీవన ప్రమాణాల లక్ష్యంగా ప్రణాళికలు
- రాష్ట్ర స్థూల ఉత్పత్తిపై ప్రణాళికా శాఖ సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు
- తలసరి ఆదాయం పెంచడం ద్వారా ప్రజల జీవన ప్రమాణాలు పెంచాలి
- 2025-26 ఆర్థిక సంవత్సరంలో తలసరి ఆదాయం రూ. 3,47,871 సాధించాలి
- దానికి అనుగుణంగా 2029 నాటికి రూ. 5.42 లక్షలు తలసరి ఆదాయం వచ్చేలా లక్ష్యంగా పెట్టుకోవాలి

**అమరావతి, అంకుశం ప్రత్యేక ప్రతినిధి**

విజన్, పీపుల్, నేచర్, టెక్నాలజీలకు ప్రాధాన్యత ఇచ్చి పాలన చేస్తే అత్యుత్తమ ఫలితాలు వస్తాయని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. నాణ్యమైన జీవన ప్రమాణాలను సాధించే లక్ష్యంగా ప్రణాళికలు రూపొందించుకోవాలని సీఎం సూచించారు. రాష్ట్ర స్థూల ఉత్పత్తి, కీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్స్ పై ప్రణాళికా శాఖతో పాటు వివిధ శాఖల ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి సచివాలయంలో సోమవారం సమీక్ష నిర్వహించారు. తలసరి ఆదాయం పెంచడం ద్వారా ప్రజల జీవన ప్రమాణాలు పెంచాలని సీఎం అన్నారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో తలసరి ఆదాయం రూ. 3,47,871 సాధించాలని, దానికి అనుగుణంగా 2029 నాటికి రూ. 5.42 లక్షలు తలసరి ఆదాయం వచ్చేలా లక్ష్యంగా పెట్టుకోవాలని ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. "ప్రభుత్వ శాఖలు ఆయా రంగాల్లో ముందస్తు ప్రణాళికలు రూపొందించి అమలు చేయాలి. స్వల్ప, మధ్య, దీర్ఘ కాలిక లక్ష్యాలకు అనుగుణంగా విజన్ తో పనిచేయాలి. ప్రపంచం పోకడలను గమనిస్తూ అవకాశాలను అందుకోవాలి. ప్రజలను, సమాజాన్ని, - మిగతా3లో



## ఏపీలో ఉచిత బస్సు ప్రయాణంపై
## మార్గదర్శకాలు జారీ

- ఆగస్టు 15 వ తేదీ నుంచి రాష్ట్ర మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలు
- కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక సూపర్ సిక్స్ పథకాలు ఒక్కొక్కటి ప్రజలకు చేరువ
- జనవరి నెలలో కర్నాటక, తమిళనాడు, తెలంగాణలో పర్యటించి అక్కడ అమలు జరుగుతున్న ఫ్రీ బస్సు పథకాన్ని పరిశీలించినట్లు మంత్రి రాంప్రసాద్ రెడ్డి ప్రకటన

## మందు బాబులకు గుడ్ న్యూస్



- కొత్త మద్యం విధానాన్ని అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం
- కొత్త మద్యం విధానాన్ని సెప్టెంబర్ 1వ తేదీ నుంచి అమలు
- ఆల్కాహాల్ కంటెంట్ తక్కువ ఉండే మద్యం విక్రయాలతో నష్టం తగ్గించవచ్చు

## సింగపూర్‌లో జగన్ ప్రభుత్వం
## ఏపీ ప్రతిష్ఠను దెబ్బ తీసింది

- మున్సిపాలిటీల్లో వ్యర్థాల నిర్వహణకు అధిక ప్రాధాన్యం
- స్వచ్ఛాంధ్ర కోసం సీఎం చంద్రబాబు ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నారు
- డిసెంబర్ నాటికి లెగసీ వేస్ట్ ఫ్రీ స్టేట్ గా ఏపీని మారుస్తాం
- మీడియా సమావేశంలో పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణ



## ఖైదీల సంక్షేమం జైళ్ళ ఆధునీకరణకు చర్యలు

### జైళ్లశాఖపై హోం మంత్రి వంగలపూడి అనిత సమీక్ష



**అంకుశం ప్రతినిధిఅమరావతి, ఆగస్ట్ 4:**

రాష్ట్రంలో జైల్లో ఆధునీకరణ చేయాలని ఖైదీల సంక్షేమం కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని హోం మంత్రి వంగలపూడి అనిత అధికారులకు ఆదేశించారు రాష్ట్ర సచివాలయంలో హోం మంత్రి వంగలపూడి అనిత అధ్యక్షతన జైళ్లశాఖపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్రవ్యాప్తంగా జైళ్లలో సీసీ కెమెరాల ఏర్పాటు, సత్ప్రవర్తన కలిగిన ఖైదీల విడుదల, మౌలిక వసతుల కల్పన, పోస్టుల భర్తీ తదితర అంశాలపై సమగ్ర చర్చ జరిగింది. హోం మంత్రి అనిత మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఏడాది కాలంలోనే జైళ్లశాఖలో అనేక సంస్కరణలు చేపట్టినట్లు తెలిపారు. - మిగతా2లో

## స్టీల్ స్లాగ్ విధానంలో
## రోడ్ల అభివృద్ధి

### పనులను పరిశీలించిన మంత్రి జనార్ధన్ రెడ్డి



**(అంకుశం, అమరావతి, ఆగస్టు 4):**

ఉక్కు పరిశ్రమ వ్యర్థాలను సంపదగా మలచే దిశగా రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయాత్మక చర్యలు తీసుకుంటున్నట్లు రోడ్లు, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం "వ్యర్థాల నుండి సంపద" అనే దృష్టితో వ్యవస్థాపక మార్పుల వైపు అడుగులు వేస్తోంది. ఈ నేపథ్యంలో ఉక్కు పరిశ్రమల నుండి ఏర్పడే స్టీల్ స్లాగ్ అనే వ్యర్థ పదార్థాన్ని రహదారుల నిర్మాణం మరియు మరమ్మతుల పనుల్లో వినియోగించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి గారు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఈ సూచనల ప్రకారం, పర్యావరణ హితంగా మరియు ఆర్థిక పరంగా లాభదాయకంగా ఉండే విధంగా "ఎకోఫిక్స్" అనే కొత్త మిశ్రమ పదార్థాన్ని అభివృద్ధి చేశారు.

ఎకోఫిక్స్ ప్రత్యేకతలు : స్టీల్ స్లాగ్ అనే ఉక్కు పరిశ్రమలోని వ్యర్థ పదార్థాన్ని తారుతో మేళవించి తయారుచేసిన మిశ్రమమే ఎకోఫిక్స్. ఇది పారిశ్రామిక వ్యర్థాన్ని అభివృద్ధిలో భాగస్వామ్యం చేసే సరైన ఉదాహరణ.

ఎప్పుడైనా -ఎక్కడైనా పాత్ హోల్ రిపేర్ : మెటీరియల్ కావడంతో, అవసరం వచ్చిన వెంటనే రోడ్డుపై గుంతల్ని పూడ్చేందుకు - మిగతా2లో

# 15 నుంచి ఆన్ లైన్లో 700 ప్రభుత్వ సేవలు

-మొదటిపేజీ తరువాయి

కుటుంబాలను, వ్యక్తులను దృష్టిలో పెట్టుకుని కార్యక్రమాలు అమలు చేయాలి. ఫ్యామిలీ ఒక యూనిట్ గా తీసుకుని పథకాలు, కార్యక్రమాలు రూపొందించాలి... కనీస అవసరాలు అందించాలి. పథకాలతో పాటు వారి ఆదాయాలు పెరిగేలా చర్యలు తీసుకోవాలి. పర్యావరణానికి మేలు చేసే విధంగా ప్రభుత్వ విధానాలు, ప్రజల ఆలోచనలు ఉండాలి. సహజ వనరులను రక్షించుకుంటూ ప్రకృతిని కాపాడుకోవాలి. ఒక పరిశ్రమలో తయారైన వేస్ట్ మరో పరిశ్రమకు ముడి సరుకు అయ్యేలా చేసి సర్క్యులర్ ఎకానమీకి నాంది పలకాలి. సహజ వనరులను సమర్థవంతంగా వినియోగించుకోవాలి. అత్యుత్తమ టెక్నాలజీని పాలనకు అనుసంధానించి మెరుగైన సేవలు అందించాలి. ఆరోగ్యం నుంచి వ్యవసాయం వరకు టెక్నాలజీని భాగస్వామి చెయ్యాలి. ప్రజల కోసం.. విజన్ రూపొందించుకుని పర్యావరణం దెబ్బతినకుండా చూసుకుంటూ టెక్నాలజీని అనుసంధానం చేస్తూ పాలన సాగిస్తే మంచి ఫలితాలు వస్తాయి. అందుకే పీపుల్, విజన్, నేచర్, టెక్నాలజీ అంశాలకు పాలనలో ప్రాధాన్యం ఇస్తూ సమన్వయంతో పనిచేస్తే అత్యుత్తమ ఫలితాలు వస్తాయని ఆ దిశగా అధికారులు, ఆయా శాఖలు పనిచేయాలి." అని సీఎం సూచించారు.

**ఉత్పత్తులకు విలువ జోడింపే కీలకం**

"వివిధ రంగాల్లో రోజువారీగా మారే పరిణామాలకు.. మార్పులకు అనుగుణంగా కార్యక్రమాలు ఉండాలి. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో వస్తున్న మార్పుల మేరకు ప్రణాళికలు రూపొందించుకోవాలి. మన ఉత్పత్తులకు విలువ జోడింపు అనేదే కీలకం. దాని ద్వారానే రాష్ట్ర స్థూల ఉత్పత్తి గణనీయంగా పెరుగుతుంది. మైనింగ్, వ్యవసాయ ఉత్పత్తుల్లో జీవీఏ ప్రధానమైన అంశం. జీఎస్డీపీ వృద్ధి అయితేనే ప్రజలకు సంక్షేమం, అభివృద్ధి అందించగలం. వివిధ రంగాల్లో ఉత్తమ ఫలితాలు వచ్చేలా కార్యాచరణ చేయాలి." అని చంద్రబాబు సూచించారు. ప్రస్తుతం ఉద్యాన పంటల ద్వారా రూ.1,26,098 కోట్ల రూపాయల జీవీఏ వచ్చిందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ఆక్వా అనుబంధ పరిశ్రమ ద్వారా రూ.1.12 లక్షల కోట్ల మేర జీవీఏ జోడించినట్టు అధికారులు వెల్లడించారు.

**రాష్ట్రంలో మెరుగైన జీవన ప్రమాణాలే లక్ష్యం**



ఆర్థికాభివృద్ధితో పాటు రాష్ట్రంలోని ప్రజలకు నాణ్యమైన జీవన ప్రమాణాలు ముఖ్యమని సీఎం స్పష్టం చేశారు. "అత్యధిక తలసరి ఆదాయం కలిగిన రాష్ట్రంగా ఏపీ తయారు కావాలి. బెటర్ సొసైటీ, బెటర్ లివింగ్ స్టాండర్డ్స్ తీసుకువచ్చేలా ప్రభుత్వ శాఖలు పని చేయాలి. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రమాణాలు ఎలా నిర్దేశిస్తున్నారో పరిశీలించండి. ప్రతీ రంగంలోనూ ఏపీ ముఖ్య భూమిక పోషించాలి. గ్రామస్థాయి నుంచి కుటుంబం వారీగా పర్యవేక్షణ జరగాలి. లబ్ధిదారులకు రాష్ట్ర ప్రభుత్వంతో పాటు కేంద్రం ఇచ్చే నిధులకు సంబంధించిన సమాచారాన్ని క్రోడీకరించండి. ప్రతీ కుటుంబం తాలూకు ఆర్థిక, ప్రజారోగ్య వివరాలు నమోదు కావాలి. ఫారెస్టు గ్రీన్ కవర్, ఎయిర్ క్వాలిటీ, తలసరి విద్యుత్ వినియోగం ఇలా అన్ని అంశాలను ఆయా శాఖలు నమోదు చేయాలి. కేవలం ఆదాయం, సంపద సృష్టికి మాత్రమే పరిమితం కావొద్దు." అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

**ప్రతీ విభాగానికీ ఓ ఇండికేటర్**

"వివిధ రంగాల్లో ఫలితాలను సాధించేందుకు ఏ ప్రమాణాల్ని నిర్దేశించుకున్నారనేది కూడా కీలకం. ప్రస్తుతం అవేర్ ద్వారా 42 అంశాలను కొలుస్తున్నాం... వివిధ ప్రభుత్వ శాఖలు కూడా ఇదే స్థాయిలో ప్రమాణాలు నిర్దేశించుకుని ఇండికేటర్లు ఏర్పాటు చేసుకోవాలి. విద్యుత్, రవాణా, జలవనరులు, పరిశ్రమలు, స్వచ్ఛాంధ్ర ఇలా అన్ని విభాగాలూ ఇండికేటర్లను నిర్దేశించుకోవటం ద్వారా మెరుగైన జీవన ప్రమాణాల్ని సాధించే అవకాశం ఉంటుంది. ఈ ప్రమాణాలు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఎలా ఉందో కూడా ఎప్పటికప్పుడు పరిశీలించుకోవాలి. ఆగస్టు 15 నుంచి ప్రభుత్వం అందించే 700 సేవలు ఆన్ లైన్ లో అందుబాటులో ఉంచాలి. కేవలం 60 లక్షల జనాభా, పరిమితమైన వనరులతో సింగపూర్ దేశం అంతర్జాతీయంగా విజయాలు సాధిస్తోంది. భారత్ లో 140 కోట్లకు పైగా జనాభా, అపారమైన వనరులతో చాలా విజయాలు సాధించే అవకాశం ఉంది. బయటి ప్రపంచం చూడకుండా మనకు మనమే తెలివైన వాళ్లని భావించుకోవడం సరికాదు. ఆర్టీజీఎస్ ద్వారా వచ్చే సమాచారాన్ని క్రోడీకరిస్తే అది అతిపెద్ద సంపద అవుతుంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా ఆ సమాచారాన్ని విశ్లేషించి వినియోగించుకుని ప్రభుత్వ శాఖల సామర్థ్యాన్ని పెంచుకునే అవకాశముంది. అలాగే ప్రతీ త్రైమాసికానికీ సాధిస్తున్న పురోగతిపై ప్రభుత్వ శాఖలు సమీక్షించుకోవాలి." అని ముఖ్యమంత్రి సూచించారు. ఈ సమీక్షలో మంత్రి పయ్యావుల కేశవ్, సీఎస్ కె.విజయానంద్, వివిధ శాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు.

# సింగపూర్‌లో జగన్ ప్రభుత్వం ఏపీ ప్రతిష్ఠను దెబ్బ తీసింది

**అమరావతి :** సింగపూర్ లో గత జగన్ ప్రభుత్వం ఏపీ ప్రతిష్ఠను దెబ్బ తీసిందని పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పి. నారాయణ పేర్కొన్నారు. ఈ ఏడాది చివరకల్లా రాష్ట్రాన్ని లెగసీ వేస్ట్ ఫ్రీ స్టేట్ గా మారుస్తామన్నారు పురపాలక శాఖ మంత్రి నారాయణ...గత ప్రభుత్వం వదిలేసి వెళ్లిపోయిన చెత్తతో పాటు కొత్తగా వచ్చిన 20 లక్షల టన్నుల చెత్తను పూర్తిగా తొలగిస్తామన్నారు. రాష్ట్రంలోని మున్సిపాల్టీల్లో ఘన,ద్రవ వ్యర్థాల నిర్వహణకు కమిషనర్లు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు...స్వచ్ఛ నగరాల సాధన కోసం ప్రజల్లో కల్పించాల్సిన అవగాహనపై స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఐఈఎస్, కెపాసిటీ బిల్డింగ్ పై రాష్ట్ర స్థాయి వర్క్ షాప్ ను మంత్రి నారాయణ ప్రారంభించారు...ఆ తర్వాత మంత్రి నారాయణ మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలోని అన్ని మున్సిపాల్టీల కమిషనర్లు సాలిడ్ వేస్ట్,లిక్విడ్ వేస్ట్ మేనేజ్ మెంట్ కు అధిక ప్రాధాన్యం ఇవ్వాలి...చెత్త రహిత నగరాలుగా మార్చేందుకు మున్సిపల్ కమిషనర్లు కీలక పాత్ర వహించాలి...స్వచ్ఛ భారత్ కింద స్వచ్ఛాంధ్ర సాధనకు అధికారులు,ప్రజలంతా కలిసి పనిచేయాలి...ప్రతి నెలా మూడో శనివారం సీఎం చంద్రబాబు స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో పాల్గొంటున్నారు...ఏదో ఒక ప్రాంతంలో స్వయంగా పాల్గొంటూ ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నారు... స్వచ్ఛాంధ్ర సాధనకు ప్రజల్లో అవగాహన కల్పించడంతో పాటు వారి సహకారం కావాలి...కేంద్ర ప్రభుత్వం ఎంపిక చేసిన స్వచ్ఛతా నాలెడ్జ్ పార్ట్‌నర్స్ తో కలిసి మున్సిపల్ కమిషనర్లు చర్చించుకుని వాటిని కింది స్థాయిలో




అమలుచేసేలా చర్యలు చేపట్టాలి....రాష్ట్రంలోని 5 నగరాలకు స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డులు రావడం గర్వకారణంగా ఉంది... అవార్డులు సొందిన మున్సిపాల్టీల అధికారులు, సిబ్బందికి మంత్రి నారాయణ అభినందనలు తెలిపారు. రాష్ట్రంలో గత ప్రభుత్వం 85 లక్షల టన్నుల చెత్తను వదిలేసి వెళ్లిపోయిందన్నారు మంత్రి నారాయణ. ఈచెత్తనంతా వచ్చే అక్టోబర్ రెండో తేదీ నాటికి పూర్తిగా తొలగిస్తామన్నారు. మరోవైపు కొత్తగా వచ్చిన 20 లక్షల టన్నుల చెత్తను కూడా డిసెంబర్ నాటికి పూర్తిగా తొలగించి లెగసీ వేస్ట్ ఫ్రీ స్టేట్ గా మారుస్తామన్నారు...రాష్ట్రంలోని ప్రతిరోజూ వచ్చే ఘన వ్యర్థాలను వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్ లకు తరలిస్తున్నామన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న విశాఖపట్నం, గుంటూరు వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్ లతో పాటు కొత్తగా కడప, కర్నూలు, నెల్లూరు, రాజమండ్రి, తిరుపతిలో కూడా ప్లాంట్ లు ఏర్పాటుచేస్తున్నట్లు మంత్రి నారాయణ తెలిపారు. ఈ ప్లాంట్ లన్నీ అందుబాటులోకి వస్తే రాష్ట్రం డంపింగ్ యార్డ్ రహితంగా మారుతుందన్నారు.అలాగే ద్రవ వ్యర్థాల నిర్వహణ కోసం సీవరేజి ట్రీట్ మెంట్ ప్లాంట్లు రెండేళ్లలో ఏర్పాటుచేస్తామన్నారు. అమృత్ పథకం నిధులతో డ్రింకింగ్ వాటర్ పైప్ లైన్లు పూర్తిచేస్తామని చెప్పారు.

**గత ప్రభుత్వ నిర్వాకంతో సింగపూర్‌కు ఏపీకి మధ్య సంబంధాలు దెబ్బతిన్నాయి.**

2014-19 మధ్య కాలంలో సింగపూర్ లోని మెజారిటీ షేర్ ఉన్న కంపెనీలతో అగ్రిమెంట్ చేసుకున్నామని. గత ప్రభుత్వం ఆ అగ్రిమెంట్ ను రద్దు చేయడంతో పాటు సీఐడీ అధికారులను పంపి విచారణ జరిపించారని అన్నారు. దీంతో ఆ ప్రభుత్వంతో ఏపీకి ఉన్న సంబంధాలు దెబ్బతాన్నాయన్న మంత్రి...తిరిగి ఆ సంబంధాలు పునరుద్దరించడానికే సీఎం చంద్రబాబు సింగపూర్ పర్యటనకు వెళ్లారని అన్నారు. సింగపూర్ ప్రభుత్వాధికారులు ఎంతో పాజిటివ్ గా స్పందించారని అన్నారు.సింగపూర్ ప్రభుత్వానికి సీఎం చంద్రబాబు అంటే ఎంతో గౌరవం ఉందన్నారు. అయితే ప్రపంచ బ్యాంకుతో కలిసి అమరావతికి సహకారం అందించేందుకు సింగపూర్ ప్రభుత్వం ముందుకొచ్చిందన్నారు. అలాగే సింగపూర్ కంపెనీలను విశాఖలో జరిగే భాగస్వామ్య సదస్సుకు రావాలని సీఎం ఆహ్వానించినట్లు తెలిపారు...తర్వాత సింగపూర్ ప్రభుత్వంతో సీఆర్డీఏ కమిషనర్ అధికారికంగా లెటర్ రాసిన తర్వాత సంప్రదింపులు చేస్తారని మంత్రి నారాయణ అన్నారు.

# బెజవాడలో మల్టీలెవల్ పార్కింగ్

**విజయవాడ :** విజయవాడ శివారు యనమలకుదురులో రూ.30 కోట్లతో అత్యాధునిక మల్టీ లెవెల్ పార్కింగ్ భవనం సిద్ధమైంది. రామలింగేశ్వరస్వామి ఆలయానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం ఒకేసారి 500 కార్లు, 2000 బైక్‌లు నిలిపేలా దీనిని నిర్మించారు. దాత సంగా నరసింహారావు రూ.70 కోట్లతో ఆలయాన్ని అభివృద్ధి చేస్తున్నారు. భక్తుల కోసం అన్నదాన భవనం, 50 గదుల కాటేజీ కూడా ఏర్పాటు చేస్తున్నారు. త్వరలోనే ఈ పార్కింగ్ భవనం అందుబాటులోకి రానుంది.విజయవాడలో తొలి మల్టీ లెవల్ సిద్ధమైంది. నగర శివారులో యనమలకుదురు దగ్గర దేవాదాయ శాఖకు చెందిన రామలింగేశ్వరస్వామి ఆలయం దగ్గర ఈ పార్కింగ్ భవనం ఏర్పాటు చేశారు. ఎకరా స్థలంలో రూ.30 కోట్లతో 3 అంతస్తుల్లో దాత సహకారంతో ఈ భవనాన్ని నిర్మించారు. ఈ పార్కింగ్ ఏరియాలో ఒకేసారి 500 కార్లు, 2 వేల బైక్‌లు నిలిపే అవకాశం ఉంది. యనమలకుదురులోని రామలింగేశ్వరస్వామి ఆలయానికి భక్తులు ఏటా ఎక్కువ సంఖ్యలో వస్తున్నారు. ఆలయానికి వచ్చే భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని నిర్మించారు.. రాబోయే 50 ఏళ్ల అవసరాలకు తగిన విధంగా ఏర్పాట్లు చేశారు.భక్తుల వాహనాల పార్కింగ్ కోసం ఈ మల్టీ లెవెల్ భవనం ఉపయోగపడుతుంది. గ్రౌండ్ ఫ్లోర్‌లో కార్లు, ఫస్ట్ ఫ్లోర్‌లో బైక్‌లు పార్క్ చేసేందుకు స్థలం ఉంది. మిగిలిన ఫ్లోర్లలో ఆధ్యాత్మిక కార్యక్రమాలు, పూజా కార్యక్రమాలు నిర్వహిస్తారు. యనమలకుదురుకు చెందిన శివ భక్తుడైన సంగా నరసింహారావు ఈ ఆలయం కోసం ఎంతో సేవ చేశారు. ఆయన తన సొంత డబ్బుతో అభివృద్ధి పనులను చేస్తున్నారు.. యనమలకుదురు ఆలయ ప్రాంగణంలో



ఉపాలయాలు, విశాల ప్రదేశాన్ని డెవలప్ చేశారు. గత 20 ఏళ్లుగా ఆయన తన జీవితాన్ని శివాలయం కోసం అంకితం చేయడం గొప్ప విషయం. నరసింహారావు ఆలయానికి ఇప్పటివరకు రూ.70 కోట్లు ఖర్చు చేశారు. అలాగే అక్కడ ప్రస్తుతం చేపట్టిన పనులకు రూ.42 కోట్లు కేటాయిస్తున్నారు. ఈ ఆలయంలో రూ.12 కోట్లతో అన్నదానం కోసం భవనం నిర్మిస్తున్నారు.. అలాగే ఇదే భవనంపైన ఏకంగా 50 గదులతో కాటేజీ నిర్మాణం జరుగుతోంది. ఈ ఆలయానికి సంబంధించి భవిష్యత్తులో భక్తులకు అవసరమైన అన్ని సౌకర్యాలను కల్పించాలని నరసింహారావు టార్గెట్ పెట్టుకున్నారు. యనమలకుదురు ఆలయం దగ్గర రెండేళ్ల కిందట మల్టీ లెవెల్ పార్కింగ్ భవన నిర్మాణాన్ని ప్రారంభించామని.. మరో నెలరోజుల్లో అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. మొత్తం మీద విజయవాడతో పాటుగా ఆ చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలకు ఈ మల్టీ లెవెల్ పార్కింగ్ ఎంతో సౌకర్యంగా ఉంటుంది.

## స్టీల్ స్లాగ్ విధానంలో రోడ్ల అభివృద్ధి



-మొదటిపేజీ తరువాయి

ఉపయోగించవచ్చు. వర్షాకాలంలో కూడా ఇది సమర్థవంతంగా పనిచేస్తుంది. వేడి చేయాల్సిన అవసరం లేదు: సాధారణ తారు రిపేర్ వర్క్ మాదిరిగా దీనిని వేడి చేయాల్సిన అవసరం లేదు. ఇది సెట్టింగ్ తక్కువ సమయంలో జరుగుతుంది. దీని వలన ఫ్యూయల్ ఖర్చు తగ్గి, కాలుష్యం కూడా ఉండదు.

**నీటి ఉనికిలో కూడా పని చేస్తుంది :** వర్షం కారణంగా రోడ్డుపై నీరు నిలిచినప్పటికీ, ఈ మిశ్రమాన్ని ఉపయోగించవచ్చు.. ఇది వర్షాకాలంలో పనులు ఆగకుండా చేయగలిగే అత్యుత్తమ పరిష్కారం.

**ఎక్కువ మన్నిక, తక్కువ ఖర్చు :** సిఆర్ఆర్ఐ శాస్త్రజ్ఞులు ఈ మిశ్రమాన్ని పరీక్షించి, ప్రస్తుతం వినియోగిస్తున్న అన్ని పదార్ధాలకంటే మన్నికగా, మరియు తక్కువ వ్యయంతో పని చేసే ఉత్తమమైన పదార్ధంగా గుర్తించారు.

**పర్యావరణ పరిరక్షణ:** పారిశ్రామిక వ్యర్థాల వినియోగం ద్వారా భూమి, నీరు, వాయు కాలుష్యాలను తగ్గించడం.

**ఆర్థిక ప్రయోజనం:** తక్కువ ఖర్చుతో అధిక పనితీరు కలిగిన ఈ మిశ్రమాన్ని వినియోగించి ప్రజాధనాన్ని ఆదా చేయవచ్చని పేర్కొన్నారు.

## ఖైదీల సంక్షేమం జైళ్ళ ఆధునీకరణకు చర్యలు



-మొదటిపేజీ తరువాయి

రాష్ట్రంలోని 122 జైళ్లకు అవసరమైన వసతుల కల్పనకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని వెల్లడించారు.

జైళ్లశాఖలో పోస్టుల భర్తీ

జైళ్లశాఖలో ఖాళీగా ఉన్న పోస్టులు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెలతామన్నారు.

ఇప్పటికే ఇద్దరు డిప్యూటీ సూపరింటెండెంట్లు నియమితులైనట్లు,

మరో వ్యక్తిని నియమించే ప్రక్రియ కొనసాగుతోందని,

2025 జాబ్ కేలండర్‌లో మరొక పోస్టు భర్తీకి చర్యలు చేపట్టినట్లు తెలిపారు.

జైళ్ల ఆధునీకరణ %-% నిర్మాణ, మరమ్మతులు

ప్రభుత్వం రూ.8 కోట్లతో వివిధ నిర్మాణాలు చేపట్టింది:

కడప సెంట్రల్ జైల్లో ఫ్యాక్టరీ బ్యారక్

విజయనగరం బోర్స్టల్ స్కూల్లో లివింగ్ బ్యారక్రాజమహేంద్రవరం సెంట్రల్ జైల్లో ఒక్కో బ్లాక్‌లో 120 ఖైదీల సామర్థ్యం గల రెండు కొత్త బ్లాక్‌లు

నెల్లూరు %జ్యా%. పరిధిలో వార్డర్లకు 36 క్వార్టర్లుఇంకా, రూ.1.16 కోట్లతో అనంతపురం అగ్రికల్చర్ కాలనీలో డిప్యూటీ జైలర్ల భవనాల నిర్మాణం, కడప సెంట్రల్ జైల్లో ఎలక్ట్రికల్ పనులు చేపట్టినట్లు తెలిపారు.

విస్తరణ పనులకు రూ.101

కోట్లు అవసరం %-%ఇప్పటివరకు రూ.54 కోట్లు విడుదల

రాజమహేంద్రవరం, విశాఖపట్నం, రేపల్లె, కడప ప్రత్యేక మహిళల జైళ్లలో విస్తరణ పనుల కోసం రూ.101 కోట్ల అవసరం ఉండగా,

ఇప్పటికే రూ.54 కోట్లు విడుదల చేసినట్లు మంత్రి వెల్లడించారు వాల్మీకిపురం కొత్త సబ్ జైల్ పూర్తికి రూ.2.10 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు.

జైళ్లలో సీసీ కెమెరాల ఏర్పాటు %-% పటిష్ట నిఘా

కోస్తాంధ్ర, గుంటూరు, కడప రేంజ్‌లలోని సెంట్రల్ జైళ్లలో మొత్తం 1740 సీసీ కెమెరాల ద్వారా పటిష్ట నిఘా ఏర్పాటు చేసినట్లు చెప్పారు. అధికారుల కోసం 12 వాహనాలు, ఔట్‌లెట్ల వద్ద గస్తీ కోసం 25 టూ వీలర్లు ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు.

పేరోల్ నిబంధనలు, క్షమాభిక్ష నియమాలపై సమీక్షలో చర్చించారు. పేరోల్ కూడా ఆన్ లైన్ చేసేదిశగా చర్చించారు.

ముఖ్యంగా, ఖైదీలకు మంచి వసతులు కల్పించడం, జైళ్లను సమర్థంగా నిర్వహించడం, భద్రతా ప్రమాణాలు పెంపొందించడం ప్రభుత్వం యొక్క ప్రధాన లక్ష్యమని హోం మంత్రి వంగలపూడి అనిత స్పష్టం చేశారు.

## ఉచిత బస్సు ప్రయాణంపై మార్గదర్శకాలు జారీ

**అమరావతి :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఆగస్టు 15 వ తేదీ నుంచి రాష్ట్ర మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలు చేస్తున్నట్లు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రకటించారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక సూపర్ సిక్స్ పథకాలు ఒక్కొక్కటి ప్రజలకు చేరువ చేస్తున్నట్లు తెలిపారు. దానిలో భాగంగానే రాష్ట్రంలోని మహిళలకు అందరికి ఫ్రీ బస్సు సౌకర్యం కల్పిస్తున్నట్లు చెప్పుకొచ్చారు.

## 'లోకేశ్‌కు సీఎం పదవి.. చంద్రబాబు ఇంట్లో గొడవలు'

-మొదటిపేజీ తరువాయి

చంద్రబాబును మించిన అవినీతిపరుడు లోకేశ్. చంద్రబాబు ప్రతీ విషయంలోనూ డ్రామాలు ఆడుతున్నారు. భయంకరమైన కుట్రలకు చంద్రబాబు ఆద్యుడు. ఢిల్లీలో పనిచేసే ఇతర దేశాల విలేకర్లకు నెలవారీ జీతాలు ఇస్తున్నారు. పాకిస్తాన్ జర్నలిస్టులకు కూడా చంద్రబాబు డబ్బులు పంపుతున్నారు. పదే పదే 90 దేశాలు అంటూ చంద్రబాబు మాట్లాడే మాటల వెనుక చాలా కథ ఉంది.

**అందుకే రామోజీకి భూమి..**

చంద్రబాబు మోసాలను సింగపూర్ ప్రభుత్వం గ్రహించిందిఅందుకే ఆయన్ను సింగపూర్ ప్రభుత్వం దూరం పెట్టింది. కుట్రలు పన్నటంలో చంద్రబాబును లోకేశ్ మించి పోయాడు. ఇప్పుడు లోకేశ్ భజన చేయటంలో ఎల్లో మీడియా పోటీ పడుతోంది. పత్రికలను అడ్డం పెట్టుకుని ఎన్టీఆర్ మనుషులను పార్టీకి దూరం చేశారు. తనకు ఇష్టమైన వారిని దగ్గర చేర్చుకుని, ఎన్టీఆర్ టీమ్‌ని వెళ్లగొట్టారు.

# విలువైన సమాజ నిర్మాణానికి పునరంకితం

- రాష్ట్రస్థాయి 'ప్రజావాణి' సదస్సులో డాక్టర్ నల్లాని రాజేశ్వరి
- విజయవాడలో నిపుణుల సంప్రదింపుల సభ తీర్మానాలు





**అంకుశం ప్రతినిధి విజయవాడ, ఆగష్టు 4 :** భావితరాలకు స్ఫూర్తినిచ్చేలా విలువైన సమాజ నిర్మాణానికి పునరంకిత - మవుదామని ప్రముఖ సామాజికవేత్త, రచయిత్రి డాక్టర్ నల్లాని రాజేశ్వరి పిలుపునిచ్చారు. "మహిళలు, బాలికల మెరుగైన జీవితానికి మంచిమార్గాలు" అనే అంశంపై సోమవారం విజయవాడలోని ఫార్చున్ మురళి పార్క్ హోటల్లో జరిగిన నిపుణుల బృందం చర్చా వేదికలో ఆమె మాట్లాడారు. ప్రముఖ సామాజివేత్త, "ప్రజావాణి" సదస్సు నిర్వాహకురాలు, వాసవ్య మహిళా మండలి అధ్యక్షురాలు డాక్టర్ బొల్లినేని కీర్తి అధ్యక్షతన, డిగ్నిటీ ఫర్ ఉమెన్ ఫోరమ్, వాసవ్య మహిళా మండలి, మహిళా సంఘాల ఐక్యవేదిక, జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో పలు సామాజిక అంశాలపై సుదీర్ఘమైన చర్చ సాగింది. గృహహింస, లింగవివక్ష, పని ప్రదేశాల్లో రక్షణ, గౌరవం, మానవ అక్రమ రవాణా, బహిరంగ ప్రదేశాల్లో రక్షణ, సామాజిక సంరక్షణ, డిజిటల్, సైబర్ రక్షణ, బాల్య వివాహాలు, బాలికలపై హింస, మహిళల ఆరోగ్యం, జనాభా చైతన్యం తదితరాంశాలపై లోతుగా వివరించారు. దైనందిన జీవితంలో మహిళలు, బాలికలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలకు తగిన పరిష్కారాలను సూచిస్తూ "ప్రజావాణి" నివేదికను ప్రభుత్వానికి అందజేయనున్నట్లు డాక్టర్ బొల్లినేని కీర్తి చెప్పారు. సామాజిక సమస్యలను చర్చించి, అమూల్య సూచనలిచ్చే ప్రతిష్టాత్మక సదస్సులో పాల్గొనే అవకాశం కల్పించిన నిర్వాహకులకు డాక్టర్ నల్లాని రాజేశ్వరి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ నల్లాని రాజేశ్వరి మాట్లాడుతూ, మహిళలు, బాలికల ఆత్మగౌరవ పరిరక్షణ అందరి బాధ్యత అన్నారు. విలువైన సమాజ నిర్మాణానికి పురంకిత మవ్వాలని పిలుపునిచ్చారు. బాలల హక్కుల పరిరక్షణ సామాజిక బాధ్యత అని గుర్తు చేశారు. బాలికా విద్యను ప్రోత్సహించాలని కోరారు. ఇప్పటికే ఉన్న అనేక చట్టాలను కఠినంగా అమలు చేయాలని సూచించారు. గృహహింసకు వ్యతిరేకంగా ప్రతి ఒక్కరూ గళమెత్తాలని పిలుపునిచ్చారు. లింగ వివక్షను రూపుమాపాలని, బాలికా విజయానికి సహకరించాలని కోరారు. బాల్య వివాహాలను నియంత్రించి, ఆరోగ్యభారతాన్ని నిర్మించాలని సూచించారు. బాలికలపై హింసను అరికట్టాలని, మానవ అక్రమ రవాణాను నియంత్రించాలని కోరారు. పని ప్రదేశాల్లో మహిళలకు తగిన రక్షణ కల్పించాలన్నారు. చట్ట ప్రకారం అవసరమైన అన్ని సౌకర్యాలను మహిళలకు కల్పించాలన్నారు. డిజిటల్, సైబర్ నేరాల బారి నుంచి కాపాడాలని విజ్ఞప్తి చేశారు. మహిళలను కించపరిచే వ్యాఖ్యలు చేసిన వారిపై సుమోటోగా నాన్ బెయిలబుల్ కేసులు నమోదు చేయాలని డాక్టర్ నల్లాని రాజేశ్వరి డిమాండ్ చేశారు. అలాంటివారు ఎన్నికల్లో పోటీ చేయకుండా, ప్రభుత్వ పదవులు చేపట్టకుండా కొత్త చట్టాన్ని తీసుకురావాలన్నారు.

"ప్రజావాణి" సదస్సు నిర్వాహకురాలు, వాసవ్య మహిళా మండలి అధ్యక్షురాలు డాక్టర్ బొల్లినేని కీర్తి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో డాక్టర్ దీక్ష, ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమాదేవి, ఏపీ మహిళా సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెనుమత్స దుర్గాభవాని, కాంగ్రెస్ నేత సుంకర పద్మశ్రీ, జనసేన ప్రతినిధి సౌజన్య, బిజెపి నాయకుడు, న్యాయవాది గోవిందు, రాష్ట్రపతి అవార్డు గ్రహీత, 'హెల్ప్' సంస్థ కార్యదర్శి నిమ్మరాజు రామ్మోహన్, ఐసిడిఎస్ విశ్రాంత అధికారి సుహాసిని, బచ్ పన్ బచావో ఆందోళన్ రాష్ట్ర సమన్వయకర్త తిరుపతి రావు, 'భూమిక' ప్రతినిధి బిందు, 'వనిత' సంస్థ అధ్యక్షులు గుత్తా హరిసర్వోత్తమ నాయుడు, పలువురు సామాజిక కార్యకర్తలు, న్యాయవాదులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, వివిధ పార్టీల నేతలు పాల్గొన్నారు.

# హోంగార్డుల కుటుంబాలకు ఆర్థిక సాయం

- జిల్లా ఎస్పీ పి.జగదీష్ చేతుల మీదుగా రూ. 5,31,200/- ల చెక్కులు అందజేత
- వితరణగా ఒక్క రోజు వేతనాన్ని అందజేసిన ఉమ్మడి జిల్లా హోంగార్డులకు అభినందనలు తెలియజేసిన జిల్లా ఎస్పీ జగదీష్





**అంకుశం క్రైమ్ న్యూస్ అనంతపురం ఆగస్టు 4:** ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఈ ఏడాది జూన్ నెలలో వేర్వేరుగా అనారోగ్యంతో మృతి చెందిన ముగ్గురు హోంగార్డులకు జిల్లా ఎస్పీ పి.జగదీష్ సోమవారం ఆర్థిక సాయం అందించారు. అనంతపురం జిల్లాలో పని చేస్తూ మరణించిన లక్ష్మిరెడ్డి కుటుంబానికి తోటి హోంగార్డులు నుంచి ఒకరోజు వేతనం రూ. 5,11,200/- మరియు గవర్నమెంట్ నుంచి బరియల్ చార్జెస్ కింద రూ. 10 వేలు... మరియు శ్రీ సత్యసాయి జిల్లాకు చెందిన హోంగార్డు బి తిరుపాల్ నాయక్ కుటుంబానికి గవర్నమెంట్ నుంచి బరియల్ చార్జెస్ కింద రూ 10 వేలు ... శ్రీసత్యసాయి జిల్లా హోంగార్డుగా పని చేస్తూ చనిపోయిన నరసింహులు కుటుంబానికి రూ. 10 వేలు గవర్నమెంట్ నుంచి బరియల్ చార్జెస్ కింద ఆర్థిక సాయం అందించారు. జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఈ మొత్తాన్ని చెక్కుల రూపంలో జిల్లా పోలీసు కార్యాలయంలోని తన ఛేంబర్లో శుక్రవారం అందజేశారు. ఈ డబ్బును వృథా చేసుకోకుండా పిల్లల/కుటుంబ అభివృద్ధికి వినియోగించుకోవాలని ఎస్పీ గారు సూచించారు. ఉమ్మడి జిల్లా హోంగార్డులు తమ గౌరవ వేతనంలో ఒక రోజు వేతనాన్ని ఇలా మృతిచెందిన సహచర హోంగార్డు కుటుంబాలకు అందజేయడం అభినంద - నీయమని ఎస్పీ జగదీష్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏ.ఆర్ డీఎస్పీ నీలకంఠేశ్వర్ రెడ్డి, రిజర్వ్ ఇన్స్పెక్టర్ లు పవన్ కుమార్, రాముడు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరికీ పథకాలు అందుతాయి

- సాంకేతిక కారణాలతో రాని వాటిపై ఆందోళన వద్దు
- మీ సమస్య- మా బాధ్యత కార్యక్రమంలో పరిటాల శ్రీరామ్



**అంకుశం న్యూస్ ధర్మవరం ఆగస్టు 4:** అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం పథకాలు అందుతాయని.. అయితే సాంకేతిక కారణాలతో రాకపోతే వాటిని పరిష్కరించే బాధ్యతను మేము తీసుకుంటామని ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. బత్తలపల్లి మండల అప్రాచెరువు గ్రామంలో జరిగిన మీ సమస్య -మా బాధ్యత కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. గ్రామంలో ప్రజలు తమ సమస్యల్ని చెప్పుకునేందుకు పెద్ద ఎత్తున వచ్చారు. ప్రధానంగా ప్రభుత్వ పథకాలు, ఇళ్లు, ఇళ్ల పట్టాలు వంటి వాటి మీద అర్జీలు ఎక్కువగా వచ్చాయి. ప్రతి ఒక్కరితో శ్రీరామ్ ఓపిగ్గా మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. స్థానిక అధికారులు పరిష్కరించే వాటిని నిర్ణీత గడువులోగానే పరిష్కారం చూపిస్తామని హామీ ఇచ్చారు. ఇందులో ప్రతి అర్జీదారునికి స్థానిక నాయకులు బాధ్యత తీసుకుని.. వారి సమస్య పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తారన్నారు. కొంత మందికి ప్రభుత్వం నిబంధనల ప్రకారం పథకాలు అందలేదని.. ఇందులో మ్యాపింగ్ సమస్య ఉందన్నారు. దీనిపై ప్రభుత్వం త్వరలోనే నిర్ణయం తీసుకుంటుందన్నారు. సాంకేతిక కారణాలతో రాని వాటికి వీలైనంత త్వరగా పరిష్కారం చూపిస్తామన్నారు. విధానపరమైన నిర్ణయాల మీద కూడా శ్రీరామ్ అర్జీదారులకు స్పష్టతనిచ్చారు. ఇళ్లు, ఇళ్ల పట్టాల విషయంలో ఆందోళన వద్దని.. కచ్చితంగా త్వరలోనే ప్రభుత్వం ప్రకటన ఉంటుందన్నారు. అన్నదాత సుఖీభవ పథకం అందుకున్న వారి అభిప్రాయాలను కూడా శ్రీరామ్ తెలుసుకున్నారు. త్వరలోనే మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం ఉంటుందని ఆయన స్పష్టం చేశారు...

## ప్రతినెల 5వ తేదీన అన్ని సచివాలయాల పరిధిలో వాట్సాప్ గవర్నెన్స్ పై ర్యాలీలను నిర్వహించాలి

- : ఇంచార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ



**అంకుశం న్యూస్ అనంతపురం, ఆగస్టు 04 :** అనంతపురం జిల్లాలోని అన్ని నియోజకవర్గాలలో- ప్రతినెల 5వ తేదీన అన్ని సచివాలయాల పరిధిలో వాట్సాప్ గవర్నెన్స్ పై ర్యాలీలను నిర్వహించాలని ఇంచార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ ఆదేశించారు. సోమవారం అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో పంచాయతీ శాఖ ఆధ్వర్యంలో జీఓఏపీ, మనమిత్ర - ప్రజల చేతిలో ప్రభుత్వం అనే పోస్టర్లను ఇంచార్జి జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. లిఈ సందర్భంగా ఇంచార్జి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దేశంలోనే తొలిసారిగా ఆంధ్రప్రదేశ్ లో వాట్సాప్ గవర్నెన్స్ ను తీసుకురావడం జరిగిందని, ఒక నంబర్ ద్వారా 200 లకు పైగా సేవలు అందించడం జరుగుతుందని, 9552300009 అనే నంబర్ పై అవగాహన కల్పించాలన్నారు. మనమిత్ర - వాట్సాప్ గవర్నెన్స్ పై ప్రజలకు అవగాహన కల్పిస్తూ 5వ తేదీన అన్ని సచివాలయాల పరిధిలో ర్యాలీలను నిర్వహించాలని, ఒకవేళ ఆరోజు సెలవు రోజైతే మరుసటి రోజు నిర్వహించాలన్నారు. ర్యాలీలలో విఆర్వోలు, విలేజ్ సర్వేయర్లు పాల్గొనాలని, అలాగే అగ్రికల్చర్, హార్టికల్చర్, సిరికల్చర్ అసిస్టెంట్లు, ఏఎన్ఎంలు కూడా ఈ ర్యాలీలో పాల్గొని అవగాహన కల్పించాలని, డిఎల్డివోలు ర్యాలీల నిర్వహణపై దృష్టి పెట్టాలన్నారు. లిఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహార్, జిల్లా రెవెన్యూ అధికారి ఏ.మలోల, ఫారెస్ట్ సెటిల్మెంట్ అధికారి జి.రామకృష్ణారెడ్డి, డీపీఓ నాగరాజునాయుడు, డిప్యూటీ కలెక్టర్లు మల్లికార్జునుడు, రామ్మోహన్, వ్యవసాయ శాఖ అధికారి ఉమామహేశ్వరమ్మ, జి.ఎస్.డబ్ల్యూఎస్ కోఆర్డినేటర్ ధనుంజయ్, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పెషేంట్స్ కు అందచేసిన నల్లమిల్లి



**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ ఆగస్టు 04:** అనపర్తి మండలం రామవరంలో సీఎం సహాయ నిధి నుండి అనపర్తి నియోజకవర్గం సంబంధించిన 17 మందికి సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రూ.12,79,660/- విలువ కలిగిన చెక్స్ ను 17 మంది పెషేంట్స్ కు అందచేసిన అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి.
ఈ కార్యక్రమంలో అనపర్తి నియోజకవర్గ, అనపర్తి, బిక్కవోలు, పెదపూడి, రంగంపేట మండలాల కూటమి నాయకులు పాల్గొన్నారు.

## టిటిడికి ఎలక్ట్రిక్ స్కూటర్ విరాళం



**అంకుశం న్యూస్ తిరుపతి ఆగస్టు 4:** విజయవాడకు చెందిన క్వాంటం ఎనర్జీ లిమిటెడ్ ఎండిలు శ్రీ శ్రీనివాస్ మరియు శ్రీ చక్రవర్తి సోమవారం రూ.1.05 లక్షల విలువైన ఒక బిజినెస్ ఎక్స్ పీ ఎలక్ట్రిక్ స్కూటర్ టిటిడికి విరాళంగా అందించారు. ఈ మేరకు శ్రీవారి ఆలయం ఎదుట స్కూటర్ పూజలు నిర్వహించి టీటీడీ అదనపు ఈవో వెంకయ్య చౌదరికి స్కూటర్ తాళాలు అందించారు. ఈ కార్యక్రమంలో బోర్డు సభ్యులు భాను ప్రకాష్ రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.


## అశోక్ గజపతి రాజును సత్కరించిన టిడిపి ఎంపీలు

- శుభాకాంక్షలు తెలిపిన ఎంపీ కేశినేని శివనాథ్



**అంకుశం ప్రతినిధి అమరావతి ఆగస్టు 4:** ఢిల్లీ పర్యటనలో వున్న గోవా గవర్నర్ అశోక్ గజపతి రాజు సోమవారం పార్లమెంట్ లోని టిడిపి పార్లమెంటరీ పార్టీ కార్యాలయంకు విచ్చేశారు. ఈసందర్భంగా టిడిపి ఎంపీలు గోవా గవర్నర్ అశోక్ గజపతి రాజు కు పుష్పగుచ్చం అందించి శాలువాతో సత్కరించారు. గోవా గవర్నర్ గా పదవీ బాధ్యతలు చేపట్టిన గవర్నర్ అశోక్ గజపతి రాజుకు ఎంపీ కేశినేని శివనాథ్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కేంద్ర విమానాయన శాఖ మంత్రి కింజరపు రామ్మోహన్ నాయుడు, ఎంపీలు లావు శ్రీ కృష్ణ దేవరాయులు, హరీష్ మాధూర్, ఎం. శ్రీ భరత్, కలిశెట్టి అప్పలనాయుడు, దగ్గుమళ్ల ప్రసాదరావు, రాజ్యసభ ఎంపీ బీద మస్తాన్ రావు పాల్గొన్నారు.

## గుర్రం వారి గృహప్రవేశం, పంచెల కార్యక్రమాల్లో పాల్గొన్న దారపనేని



**కనిగిరి ఆగస్టు 4 అంకుశం న్యూస్:** కీర్తిశేషులు గుర్రం నరసింహనాయుడు, శ్రీమతి రమణమ్మ దంపతుల కుమారుడు గుర్రం నాగార్జున, శ్రీమతి హరిత దంపతుల గృహప్రవేశం కార్యక్రమంలో కనిగిరి మాజీ ఏఎంసి చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ పాల్గొని గుర్రం దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జరిగిన గుర్రం నాగార్జున శ్రీమతి హరిత దంపతుల కుమారులు చిరంజీవి నాగ లోకేష్, నాగ శశాంక్ ల పంచెల కార్యక్రమములో పాల్గొని చిన్నారులను దారపనేని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమాల్లో దారపనేని కృష్ణ, నూతంగి వెంకటనారాయణ, మేడసాని చెన్నయ్య, శ్రీమతి లక్ష్మి దంపతులు, గుర్రం వారి కుటుంబ సభ్యులు, మేడసాని వారి కుటుంబ సభ్యులు, తక్కెళ్ళ పాటి వారి కుటుంబ సభ్యులు, ఏనుగంటి వారి కుటుంబ సభ్యులు, దారపనేని వారి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు, స్నేహితులు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొని గుర్రం నాగార్జున, హరిత దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రసాద్ సార్ కు ఘనంగా నివాళులర్పించిన ఎమ్మెల్యే ఉగ్ర, మాజీ ఏఎంసి దారపనేని

**కనిగిరి ఆగస్టు 4 అంకుశం న్యూస్:** కనిగిరి నియోజకవర్గం కనిగిరి మాజీ శాసనసభ్యులు దివంగత ఇరిగినేని తిరుపతి నాయుడు ముఖ్య సలహాదారు, విశ్రాంత ఎండివో చీమలమర్రి ప్రసాద్ రావు (84) భౌతికాయానికి సోమవారం కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి, కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ నీతి నిజాయితీకి మారుపేరైన కీర్తిశేషులు పెద్దాయన ఇరిగినేని తిరుపతి నాయుడుకు ముఖ్య అనుచరులుగా నియోజకవర్గంలో ప్రతి ఒక్కరికి ప్రసాద్ సార్ సుపరిచితులని ప్రసాద్ సార్ సేవలు నియోజకవర్గంలోని ప్రజలందరికీ చిరస్మరణీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రివర్యులు ముక్కు కాశిరెడ్డి, కనిగిరి మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్, వాసవి సముదాయక సత్రాల అధ్యక్షులు దేవకి వెంకటేశ్వర్లు,జిల్లా పరిషత్ మాజీ కోఆప్షన్ సభ్యులు షేక్ షరీఫ్, కౌన్సిలర్ దేవకి రాజీవ్, మాజీ ఎంపీటీసీ షేక్ డిష్ జిలాని, మాజీ కౌన్సిలర్ ఫయాజ్, సయ్యద్ నాయబ్ రసూల్, సిపిఐ రవి, హజరత్ అలీ, భూతల పల్లి కొండారెడ్డి, చెక్ పోస్ట్ ఫిరోజ్, జిలాని, రవి, వివిధ పార్టీల నాయకులు, అభిమానులు తదితరులు నివాళులు అర్పించిన వారిలో ఉన్నారు.

## మాణిక్యాంబ అమ్మ వారికి బంగారపు పూతతో చీర కవచాన్ని బహుకరించిన మాజీ మంత్రి చెల్లుబోయిన

**కోనసీమ జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ ఆగస్టు 04:** ద్రాక్షారామ గ్రామంలో వేయించేసిన ప్రముఖ శైవ పుణ్యక్షేత్రం పంచారామ క్షేత్రమైన శ్రీ మాణిక్యాంబ సమేత భీమేశ్వర స్వామి వారి దేవాలయంలో వేయించేసిన12వ శక్తి పీఠం అయిన శ్రీ మాణిక్యాంబ అమ్మ వారికి మాజీ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణు గోపాల కృష్ణ దంపతులు అమ్మవారకి బంగారపు పూత గల చీర కవచాన్ని బహుకరించారు. సంప్రోక్షణ అనంతరం అర్చకులు,వైదిక సిబ్బంది అమ్మవారికి అలంకరించడం జరిగినది.



# అనంత రైతులను ఆదుకోండి

- వర్షాలు కురవకపోతే పంటలన్నీ ఎండిపోయే పరిస్థితి
- చీనీ పంటకు గిట్టుబాటు ధర లేని దయనీయం
- వైసీపీ జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి డిమాండ్
- రైతు సమస్యలపై కలెక్టర్ శివ్‌నారాయణ్‌శర్మకు వినతిపత్రం అందజేత





**అంకుశం న్యూస్ అనంతపురం, ఆగస్టు 04 :** కూటమి పాలనలో రైతుల పరిస్థితి దయనీయంగా మారిందని వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి అన్నారు. గత ఏడాది మాదిరిగానే ఈ ఏడాది కూడా రైతులు పెద్ద ఎత్తున పంట నష్టపోయే పరిస్థితులు వస్తున్నాయని, అయినా ప్రభుత్వంలో చలనం లేదని మండిపడ్డారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హయాంలో ఏ సీజన్‌లో పంట నష్టపోతే అదే సీజన్‌లో ఆదుకున్నారని, కానీ నేడు ఆ పరిస్థితి ఎక్కడా కనిపించడం లేదన్నారు. రైతాంగ సమస్యలపై సోమవారం అనంతపురం కలెక్టరేట్‌లో జిల్లా ఇన్‌చార్జ్ కలెక్టర్ శివ్‌నారాయణ్ శర్మకు వైసీపీ నాయకులతో కలిసి అనంత వెంకటరామిరెడ్డి వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ఆయన ఏమన్నారంటే..“ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అతివృష్టి, అనావృష్టి కారణంగా పెద్ద ఎత్తున జిల్లాలో రైతులు నష్టపోయారు. గత ఏడాది బీమా అందించలేదు. ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వలేదు. ఈ ఏడాది కూడా ఖరీఫ్‌లో వర్షాలు కురవలేదు. జూన్, జూలై మాసాల్లో ఆశించిన వర్షాలు పడలేదు. రైతులు ఆశగా ఎదురుచూసినా ఫలితం లేకుండాపోయింది. జిల్లాలో ఖరీఫ్ సాధారణ సాగు విస్తీర్ణం 8.50 లక్షల ఎకరాలు ఉంటే కేవలం 3.26 లక్షల మాత్రమే వివిధ పంటలు సాగు చేశారు. జిల్లా వ్యాప్తంగా 38 శాతం మాత్రమే సాగు చేస్తే అవి కూడా ఎండిపోయే పరిస్థితికి వచ్చాయి. ఇప్పటికే కార్తెలన్నీ అయిపోయాయి. పల్లెల్లో దారుణ పరిస్థితులు ఉన్నాయి. జిల్లాలో ఉద్యాన పంటలు ఎక్కువగా ఉన్నాయి. అలాంటి చోట్ల కూడా బోర్లలో నీరు లేవు. చెట్లు ఎండిపోతున్నా పట్టించుకునే నాథులు లేరు. కేవలం మాటలకే పరిమితం అవుతన్నారు. ఎక్కడ చూసినా భూగర్భ జలాలు అడుగంటిపోతున్నారు. రైతులకు ధైర్యం చెప్పే పరిస్థితి లేదు ఎక్కడా కనిపించడం లేదు. పరిస్థితులు ఇంత దారుణంగా ఉన్నా ప్రజాప్రతినిధులు సమీక్ష చేసిన పాపాన పోలేదు. ఆలస్యంగా వర్షాలు పడినా..ఒక వేళ వర్షాలు పడకపోయినా ఏం చేయాలన్న ఆలోచన చేయకుండా అందరూ నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. బోర్ల కింద, హెచ్ఎల్‌సీ, హంద్రీనీవా కింద వరి, పత్తి, మొక్కజొన్న పంటలు సాగు చేసుకుంటే యూరియా, డీఏపీ లభించడం లేదు. యూరియా కొరత లేదని ఓ వైపు ప్రభుత్వం చెబుతున్నా క్షేత్రస్థాయిలో పరిస్థితి అలా లేదు. ప్రైవేట్ వ్యాపారులు, అధికారులు కుమ్మక్కు కావడంతో యూరియా దొరడం లేదు. బస్తా యూరియాపై రూ.50 నుంచి రూ.150 వరకు అదనంగా వసూలు చేస్తున్నారు. కొన్ని చోట్ల కాంప్లెక్స్ ఎరువులు కొంటేనే యూరియా ఇస్తామని చెబుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. మరోవైపు తుంగభద్ర డ్యాం పొంగిపొర్లుతోంది. శ్రీశైలం డ్యాం నుంచి నీరు సముద్రంలోకి వెళ్లిపోతోంది. నీరు పుష్కలం వస్తున్నాయని చెబుతున్నా ఇప్పటి వరకు హెచ్ఎల్ నార్త్, సౌత్ కెనాల్‌కు నీరు వదల్లేదు. ఆ నీరయినా వస్తే ఆయకట్టులో పంటలు సాగు చేయవచ్చు. భూగర్భ జలాలు కూడా పెరుగుతున్నాయి. ఉద్యాన పంటలు కాపాడుకునే అవకాశం ఉంది. అయినా దీని గురించి ఎవరూ ఆలోచించడం లేదు. ఇక కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో ఏడాది కాలంలో 250 మంది ఆత్మహత్య చేసుకున్నారు. అనంతపురం జిల్లాలో 46 మంది ఆత్మహత్య చేసుకున్నారు. కానీ ఇంత వరకు రైతు కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా చెల్లించలేదు. రైతాంగం ఎదుర్కొంటున్న అన్ని సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాం. వాటిని పరిష్కరించని పక్షంలో రైతులతో కలిసి పోరాటం చేస్తాం” అని అనంత వెంకటరామిరెడ్డి స్పష్టం చేశారు. అదేవిధంగా రైతులకు ఎరువులు అందుబాటులో ఉంచి ఎమ్మార్పీ ధరలకే విక్రయించేలా చూడాలని డిమాండ్ చేశారు. కరువు పరిస్థితుల నేపథ్యంలో జిల్లాలో వలసలు ప్రారంభం కాకుండా గ్రామాల్లోనే ఉపాధి పనులు కల్పించాలని కోరారు. గత ఏడాదికి సంబంధించి రైతు భరోసా (అన్నదాత సుఖీభవ) డబ్బుల బకాయిలను వెంటనే చెల్లించాలన్నారు. కేంద్రంతో సంబంధం లేకుండా రాష్ట్ర ప్రభుత్వం ప్రతి రైతుకు ఏటా ఇస్తానన్న రూ.20 వేలు ఇవ్వాలన్నారు. . కార్యక్రమంలో తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి, వైసీపీ రైతు విభాగం జిల్లా అధ్యక్షుడు ఏరాశి నారాయణరెడ్డి, అనుబంధ విభాగాల జిల్లా ఇన్‌చార్జ్ ఉదయ్ కుమార్, రైతు విభాగం మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌని ఉపేంద్ర రెడ్డి, రైతు విభాగం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి నరేంద్రరెడ్డి, రైతు విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి భాస్కర్ రెడ్డి, వైయస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి నార్పల సత్యనారాయణ రెడ్డి, సంయుక్త కార్యదర్శి వెన్నం శివారెడ్డి, బిసి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుల్లయ్య, మైనార్టీ విభాగం రాష్ట్ర కార్యదర్శి జానీ, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆలమూరు శ్రీనివాస్ రెడ్డి, జెడ్పీటీసీ నీలం భాస్కర్, గ్రీవెన్స్ సెల్ శింగనమల నియోజవర్గ అధ్యక్షుడు భాస్కర్‌రెడ్డి, వైసీపీ నాయకులు చెన్నంపల్లి వెంకటరెడ్డి, కొత్తపల్లి నాగలింగారెడ్డి, పురుషోత్తం, శ్రీనివాసులు, సుంకిరెడ్డి, నారాయణస్వామి, కసిరెడ్డి కేశవరెడ్డి, జగదీష్, తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యమైన విద్య అందించడమే ప్రభుత్వ లక్ష్యం

## జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్





**అంకుశం ప్రతినిధి పుట్టపర్తి, ఆగస్టు 04:** విద్యార్థుల సమగ్రవికాసానికి నాణ్యమైన విద్య అందించడమే ప్రభుత్వ లక్ష్యమని జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్ అన్నారు. సోమవారం పాల సముద్రం సమీపంలో గల మాదక ద్రవ్యాలు, కస్టమ్స్ మరియు పరోక్ష పన్నుల జాతీయ అకాడమీ (NACIN - National Academy of Customs, Indirect Taxes and Narcotics) ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కేంద్రీయ విద్యాలయంలో 1వ తరగతి నుండి 5వ తరగతి వరకు 2025 -26 విద్యా సంవత్సరానికి తరగతుల ప్రారంభోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ టి.ఎస్. చేతన్ ముఖ్య అతిథిగా హాజరై తరగతులను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని.. ఇందుకోసం కేంద్రీయ విద్యాలయాన్ని ఏర్పాటు చేసిందన్నారు. తెలుగు, ఇంగ్లీష్, హిందీ మాధ్యమ విద్యార్థులకు మౌలిక సదుపాయాలను అందించడం ద్వారా భాషాపరంగా, అభ్యాసపరంగా వారిని సమానంగా తీర్చిదిద్దే ప్రయత్నం కొనసాగుతోందన్నారు. మన ప్రాంతానికి ప్రత్యేకించి నాణ్యమైన ఇంగ్లీష్ విద్య అవసరం ఉంది. గ్లోబల్ స్థాయిలో ఎదగాలంటే భాషా సామర్థ్యం తప్పనిసరి. అయితే, అదే సమయంలో తమ మాతృభాష తెలుగు మీద గౌరవం కోల్పోకుండా, రెండు భాషల్లోనూ చక్కటి ప్రావీణ్యం పెంపొందించేందుకు పాఠశాలలోని అధ్యాపకులు కృషి చేయాలన్నారు. పేరెంట్స్-టీచర్స్ మీటింగ్‌ల ద్వారా తల్లిదండ్రులు, బోధన సిబ్బంది మధ్య పరస్పర అవగాహన పెరుగుతుంది. .ఈ కార్యక్రమంలో నాసిన్ జాయింట్ డైరెక్టర్ డి.సత్య దివ్య రమ్య, డిప్యూటీ డైరెక్టర్ ఈ.శేషు, కేంద్రీయ విద్యాలయ ప్రిన్సిపాల్ బి.కృష్ణా రావు, గోరంట్ల తహశీల్దార్ మారుతి, విద్యార్థులు వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే నల్లమిల్లి ఆధ్వర్యంలో ఘనంగా ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు -2025






**కాకినాడ జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ ఆగస్టు 04:** పెదపూడి మండలం పెదపూడి లో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు -2025 లో భాగంగా కాకినాడ అర్బన్ ప్రాజెక్ట్ పెదపూడి మండలం ఆధ్వర్యంలో బాలింతలకు పౌష్టిక ఆహారం,గర్భిణీలకు సామూహిక సీమంతాలు, సామూహిక అన్న ప్రాసనాలు చేసిన అనంతరం శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ.. తల్లి పాల విశిష్టతను తెలిపే రీతిలో ప్రపంచ వ్యాప్తంగా ప్రతి సంవత్సరం ఆగస్టు నెల మొదటి వారం రోజులు ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు జరుపుతారు. పుట్టిన పసి పిల్లలకు శక్తితో పాటు, శారీరక అనారోగ్య సమస్యలు, మానసిక పరమైన సమస్యలను తల్లి పాలు దరిచేరనియ్యవు. పిల్లలకు తల్లిపాలు ఇవ్వకుంటే భవిష్యత్తులో పలు విధాలైన ఆరోగ్య సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉందని గమనించాలి. తల్లి బిడ్డకు తల్లి పాలు ఇవ్వడం వలన బిడ్డ ఆరోగ్యంగా ఎదుగుతుంది. అంతేకాకుండా తల్లికి కూడా మేలు జరుగుతుంది. బిడ్డ పుట్టినప్పటి నుంచి కనీసం ఆరు నెలల వరకు పసి పిల్లలకు తల్లిపాలను పట్టించడం ఎంతైనా అవసరమని ప్రపంచ ఆరోగ్య సంస్థ తెలుపుతోంది. తల్లి పాల సంస్కృతిని ప్రోత్సహించి, సహకరించి, రక్షించుకోవడానికి ప్రపంచవ్యాప్తంగా ప్రతి సంవత్సరం ఆగస్టు 1వ తేదీ నుండి 7వ తేదీ వరకు తల్లిపాల వారోత్సవాలను నిర్వహిస్తున్నారు. %×జణూ% ఆధ్వర్యంలో మెడికల్ ఆఫీసర్స్ గర్భిణీలకు సిజెరిన్ వాళ్ళ వచ్చే ఇబ్బందులు పై అవగాహన కల్పించి సాధ్యమైనంత వరకు నార్మల్ డెలివరీ కి మొగ్గు చూపేలా చూడాలని,తద్వారా భవిష్యత్తులో హెల్త్ పరంగా వచ్చే ఇబ్బందులను తొలగించవచ్చని, అదే విధంగా తల్లి,బిడ్డ ఆరోగ్యకరంగా వుంటారని తెలియచేసిన అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి. ఈ కార్యక్రమంలో అధికారులు, తెలుగు మహిళలు, అంగన్వాడీ కార్యకర్తలు, పెదపూడి మండల, పెదపూడి గ్రామ, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తిరుమల శ్రీవారిని దర్శించుకున్న మంత్రివర్యులు కొలుసు పార్థసారథి



**అంకుశం ప్రతినిధి తిరుమల, ఆగస్టు 4:** నేటి సోమవారం ఉదయం గృహ నిర్మాణ శాఖ మరియు సమాచార శాఖ మంత్రివర్యులు కొలుసు పార్థసారథి కుటుంబ సమేతంగా తిరుమల స్వామివారిని దర్శించుకున్నారు. స్వామివారిని దర్శించుకున్న అనంతరం మంత్రివర్యులు మీడియాతో మాట్లాడుతూ.. జిల్లాలో వర్షపాతం నమోదైనందున రిజర్వాయర్లన్నీ నిండి నీళ్లతో కళకళలాడుతున్నాయని, అలాగే రైతులు కూడా వ్యవసాయం పాడి పాడిపంటలు బాగుండాలని భగవంతున్ని ప్రార్థించానని అన్నారు. అలాగే ముఖ్యమంత్రి గారి ఆలోచన దృష్ట్యా 2047 విజన్ ఏదైతే స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్రలో భాగంగా రాష్ట్రంలోని యువత అందరూ అభివృద్ధి చెందాలనే దిశగా తపిస్తున్నారని ఆయన కల నెరవేరాలని భగవంతున్ని ప్రార్థించానని అన్నారు. అదే కాకుండా రాష్ట్రంలో ఎక్కడా కూడా విద్వేషాలు ప్రబలకుండా, ఎవరైనా విద్వేషాలను రెచ్చగొట్టే ప్రయత్నం చేసినా అటువంటి ప్రయత్నాలను భగవంతుడు అణగదొక్కే ప్రయత్నం చేయాలని ప్రజలందరూ వారి వారి కుటుంబాలలో శాంతియుత జీవనం గడపాలని ఆ భగవంతుని మనస్పూర్తిగా కోరుకున్నానని అన్నారు.

## తూర్పుగోదావరి జిల్లాలో ఎరువుల కొరతపై రైతులకి మద్దతుగా గళమెత్తిన వైయస్ఆర్ సీపీ నేతలు



**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ ఆగస్టు 04:** తూర్పుగోదావరి జిల్లాలో ఎరువుల కొరతపై రైతులకి మద్దతుగా గళమెత్తిన జిల్లా వైయస్ఆర్ సీపీ నేతలు ఎరువుల కొరత కారణంగా రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరిస్తూ కలెక్టర్ కి విన్నతి పత్రం అందజేసిన జిల్లా పార్టీ అధ్యక్షులు చెల్లుబోయిన శ్రీనివాస వేణు గోపాలకృష్ణ, రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు జక్కంపూడి రాజా,గోపాలపురం మాజీ శాసనసభ్యులు తలారి వెంకట్రావు,రాజమండ్రి పార్లమెంటరీ నియోజకవర్గ ఇంచార్జ్ గూడూరి శ్రీనివాస్,అనపర్తి మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి, అనపర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సబ్బెళ్ళ కృష్ణారెడ్డి,ఎంపీపీలు, జడ్పీటీసీలు తదితరులు వైయస్ఆర్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతుల సంక్షేమమే చంద్రబాబు ధ్యేయం

అన్నదాత సుఖీభవ పథకం అమలుపై వెంకటాపురంలో వినూత్న కార్యక్రమం

ఎమ్మెల్యే సునీత ఆధ్వర్యంలో చంద్రబాబు చిత్రపటానికి నవధాన్యాలతో అభిషేకం

సరైన సమయంలో రైతుకు ఆర్థిక చేయూతనందించారన్న సునీత






**అంకుశం న్యూస్ అనంతపురం ఆగస్టు 4:** దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ఆంధ్రప్రదేశ్లో రాష్ట్ర ప్రభుత్వం సీఎం చంద్రబాబు నాయుడు రైతుల సంక్షేమమే ద్వేయంగా అనేక కార్యక్రమాలు తీసుకున్నారని రైతుని రాజు చేయాలన్న లక్ష్యంతో పనిచేస్తున్నారని రాప్తాడు శాసనసభ్యురాలు పరిటాల సునీత అన్నారు ముఖ్యమంత్రి చంద్రబాబు సార్ ఖరీఫ్ సీజన్ లో సరైన సమయంలో మాకు ఆర్థిక సాయం చేశారంటూ రాప్తాడు నియోజకవర్గం రామగిరి మండలం నసనకోట పంచాయతీకి చెందిన టిడిపి నాయకులు, రైతులు కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే పరిటాల సునీత ఆధ్వర్యంలో వెంకటాపురంలోని వ్యవసాయక్షేత్రంలో సీఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలియజేస్తూ వినూత్న కార్యక్రమం చేపట్టారు. వ్యవసాయ పొలంలో రైతులు, మహిళా రైతులతో కలిసి సీఎం చంద్రబాబు చిత్రపటానికి నవధాన్యాలతో అభిషేకం చేశారు. సీఎం సార్ మీకి కృతజ్ఞతలు అంటూ రైతులు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ లో రైతులకు సరైన సమయంలో ఆర్థిక చేయూతనందించే విధంగా అన్నదాత సుఖీభవ పథకాన్ని అమలు చేశారన్నారు. దీనిపై అన్ని ప్రాంతాల్లోనూ రైతుల నుంచి హర్షం వ్యక్తమవుతోందన్నారు. మొదటి విడతగా 7000 రూపాయలు అందించారని.. మరో రెండు విడతల్లో 13 వేల రూపాయల సాయం అందుతుందన్నారు. దేవుడి దయవల్ల ఒక మంచి వర్షం కురిసినా జిల్లా వ్యాప్తంగా పంటల సాగవుతుందని ఆమె అన్నారు. ఇప్పటికే రైతులకు డ్రిప్పు, స్ప్రింక్లర్లు, డ్రోన్లు, గోకులం షెడ్లు వంటివి ఇచ్చి ప్రోత్సహిస్తున్నారని అన్నారు. ఈ ప్రభుత్వం ఎప్పటికీ రైతు పక్షపాతిగా నిలుస్తుందని ఎమ్మెల్యే సునీత స్పష్టం చేశారు....

చదువులకు వరం తల్లికి వందనం!

## ధర్మవరం మార్కెట్ యార్డు చైర్మన్ శ్రీ మతి అంబటి అరుణశ్రీ



**అంకుశం న్యూస్ ధర్మవరం ఆగస్టు 4:** రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఐ టీ శాఖ మంత్రి నారా లోకేష్ లు ప్రవేశ బెట్టిన తల్లికి వందనం పథకం ద్వారా ఎందరో కన్న తల్లులకు లబ్ది చేకూరిందని ధర్మవరం మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీ మతి అంబటి అరుణ శ్రీ పేర్కొన్నారు. పేదల చదువులకు వెలుగులు చూపించారని అన్నారు. తల్లికి వందనం కార్యక్రమం ప్రవేశ బెట్టిన రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు కు నారా లోకేష్ కు కృతజ్ఞతలు తెలియజేసారు.పేదల చదువులకు వెలుగు దారి చూపించిన రాష్ట్ర ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు అందరికీ ఆదర్శం అన్నారు.